విదేశాల్లో బస్ డ్రైవర్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

కాశీబుగ్గ, జనవరి10 : తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్(టామ్‌కామ్) ఆధ్వర్యంలో జర్మనీలో బస్ డ్రైవర్లుగా పనిచేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సీహెచ్ ఉమారాణి ఒక ప్రకటనలో తెలిపారు. 24 నుంచి 40 ఏళ్ల లోపు వయసు ఉండి, కనీసం పదో తరగతి పూర్తి చేసి, రెండేళ్ల సీనియార్టీతో హెవీ మోటార్ వెహికల్ లైసెన్స్ కలిగి ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు జర్మన్ భాషలో ఏ2 స్థాయి నైపుణ్యాన్ని సాధించాలని తెలిపారు. ఇందుకు టామ్‌కామ్ సంపూర్ణ శిక్షణ ఇస్తుందని తెలిపారు. ఎంపికైన వారు నెలకు రూ.2.18 లక్షలు(2400యురోలు) పొందే అవకాశం ఉందని తెలిపారు. ఆసక్తిగల వారు తమ బయోడేటాను టామ్‌కామ్ పోర్టల్, మొబైల్ యాప్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9440051285, 94400 48500, 9701040062, 94400 51452 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ప్రయాణికులకు అవగాహన

ఖిలావరంగల్, జనవరి 10 : వరంగల్ రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు శుక్రవారం ఆర్పీఎఫ్ పోలీసులు అవగాహన కల్పించారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రయాణికులు గమ్యాన్ని చేరుకునే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానిత వ్యక్తులు తారసపడితే రైలులో ఉన్న ఆర్పీఎఫ్, జీఆర్పీ, టీసీలకు సమాచారం ఇవ్వాలని కోరారు.

తినుబండారాల బట్టీలో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు

ఖిలావరంగల్, జనవరి 10 : మిల్స్‌కాలనీ పోలీసు స్టేషన్ పరిధి ఎస్ఆర్ఆర్ తోటలో లైసెన్స్ లేకుండా అపరిశుభ్రంగా తయారు చేస్తున్న తినుబండారల బట్టీపై వరంగల్ టాస్క్‌ఫోర్స్ సీఐ రంజిత్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో దాడులు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా సన్ బ్రాండ్ కంపెనీ యజమాని ప్రిన్స్ ముచేంద్ర అనుమతులు లేకుండా అపరిశుభ్ర వాతావరణంలో తయారు చేస్తున్న రూ.48 వేల విలువ కలిగిన ఖార, బోంది, చెగోడీలను స్వాధీనం చేసుకున్నారు. తదిపరి విచారణ నిమిత్తం ఫుడ్ సేఫ్టీ అధికారులకు అప్పగించినట్లు ఏసీపీ తెలిపారు.

ఇద్దరిపై కేసు నమోదు

కాశీబుగ్గ, జనవరి 10 : ప్రభుత్వ భూమిని చదును చేస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎనుమాముల సీఐ రాఘవేందర్ తెలిపారు. శుక్రవారం ఎస్సార్‌నగర్ సర్వేనంబర్ 195లో ఉన్న 150 గజాల ప్రభుత్వ భూమిని పల్లకొండ చందు, మహ్మద్ ముక్తార్‌పాషా చదును చేశారు. ఈ విషయంపై వరంగల్ గిర్దావర్ కృష్ణమూర్తి ఫిర్యాదు చేయగా ఇద్దరిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

వైన్స్‌లో చోరీ

ఖిలావరంగల్, జనవరి 10 : ఖిలావరంగల్ రోడ్డులోని వజ్రా వైన్స్‌లో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి చోరీకి పాల్పడినట్లు మిల్స్‌కాలనీ సీఐ వెంకటరత్నం తెలిపారు. షాపు పైకప్పు రేకులను తొలగించి లోపలికి దిగిన దొంగ క్యాష్ కౌంటర్‌లో నుంచి రూ.10 వేలు అపహరించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE
★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును.
No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

పోచమ్మమైదాన్: బ్యాలెట్ బాక్స్ ముగ్గు వేస్తున్న విద్యార్థినులు

వర్ధన్నపేట : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినులు వేస్తున్న ముగ్గులను పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

నర్సంపేట : గురిజాల హై స్కూల్‌లో ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థినులు

చెన్నారావుపేట : పాఠశాలలో ముగ్గు వేస్తున్న విద్యార్థులు

విద్యాసంస్థల్లో సంక్రాంతి ముగ్గుల సందడి

పోచమ్మమైదాన్/వర్ధన్నపేట/నర్సంపేట/చెన్నారావుపేట/సంగెం/దుగ్గొండి/పర్వతగిరి/రాయపర్తి, జనవరి 10: సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ముగ్గుల సందడి నెలకొంది. శుక్రవారం పలు చోట్ల విద్యార్థినులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. వరంగల్ ఎల్‌బీ నగర్‌లోని ప్రభుత్వ చార్‌బౌళి పాఠశాలలో విద్యార్థినులు ఉత్సాహంగా ముగ్గులు వేశారు. ముఖ్యంగా ఓటు హక్కు ప్రాధాన్యం తెలుపుతూ వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. విజేతలకు గణతంత్ర దినోత్సవం రోజు బహుమతులు ఇస్తామని హెచ్ఎం మాధవి తెలిపారు. ఉపాధ్యాయులు నీరజ, జుబేదా, అపర్ణ, సుకన్య, లక్ష్మి, ఉష పాల్గొన్నారు. అలాగే, వర్ధన్నపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థినులు ముగ్గులు వేశారు. అనంతరం నృత్యాలు చేశారు. నర్సంపేట మండలంలోని కమ్మపల్లి ప్రాథమిక పాఠశాలలో వేసిన ముగ్గులను హెచ్ఎం ఎస్‌కే సర్ధార్, ఉపాధ్యాయులు కవిత, రమాదేవి పరిశీలించారు. అనంతరం ఉత్తమ ముగ్గు వేసిన విద్యార్థులను అభినందించారు. గురిజాల జడ్పీఎస్ఎస్, ఎంపీపీఎస్‌లో విద్యార్థినులు ముగ్గులు వేశారు. హెచ్ఎం అర్పిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే, లక్నెపల్లి బిట్స్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎం జయ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్, బాలాజీరావు, మాధవి, ఉదయ్, రమాదేవి పాల్గొన్నారు. సంగెం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులు సంక్రాంతి ముగ్గులు వేశారు. కార్యక్రమంలో అధ్యాపకురాలు బండి విజయనిర్మల, మాజీ ఎంపీపీ కళావతి, లైబ్రేరియన్ రాజ్‌కుమార్, సుధీర్‌కుమార్, అధ్యాపకులు బుచ్చిరెడ్డి, అనిల్‌కుమార్, పవన్‌కుమార్, కుమారస్వామి, యాకసాయిలు, రాఖీ, కుమారస్వామి, చిరంజీవి, మాధవి, అక్కమ్‌అలి, పద్మ, రమాదేవి, సదయ్య, శివలక్ష్మి, సంగీత పాల్గొన్నారు. దుగ్గొండిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రామస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పర్వతగిరి మండలంలోని ఆర్డీఎఫ్ రోళ్లకల్ ఉన్నత పాఠశాలలో రంగవల్లి పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు పతంగులు ఎగురవేసారు. హెచ్ఎం భాషబోయిన రాములు బహుమతులను అందజేశారు. అలాగే, పర్వతగిరి విజ్‌డమ్ పాఠశాల, బూరుగుమళ్ల ప్రభుత్వ పాఠశాల, రాయపర్తిలోని లహరి పబ్లిక్ స్కూల్‌లో సంక్రాంతి వేడుకలు నిర్వహించారు.

సంగెం : ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ముగ్గులను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్

పర్వతగిరి : ఆర్డీఎఫ్ రోళ్లకల్ పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

ప్రొఫెసర్ జ్యోతికి పలువురి నివాళి

జ్యోతికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న కేయూ వీసీ, రిజిస్ట్రార్

పోచమ్మమైదాన్, జనవరి 10 : కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధిపతి, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్, ఆర్ట్స్ డీన్ ప్రొఫెసర్ ఏలూరు జ్యోతి మృతిచెందారు. ఈ మేరకు హనుమకొండ లోటస్ కాలనీలోని ఆమె స్వగృహంలో శుక్రవారం జ్యోతి మృతదేహాన్ని పలువురు సందర్శించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను కేయూ వీసీ ఆచార్య కర్నాటి ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ మల్లారెడ్డి, సీనియర్ ప్రొఫెసర్ కాత్యాయినీ విద్మహే, ఆర్ట్స్ కాలేజీ తెలుగు శాఖ అధిపతి డాక్టర్ కర్రె సదాశివ్, స్పోర్ట్స్ డైరెక్టర్ ఆచార్య వై వెంకయ్య, ఆచార్య మల్లికార్జున్, ఆచార్య వాసుదేవరెడ్డి పరామర్శించారు.

రిటైర్డ్ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా విద్యాసాగర్

పోచమ్మమైదాన్, జనవరి 10 : రిటైర్డు కాలేజీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా వరంగల్ జిల్లాకు చెందిన సీహెచ్ విద్యాసాగర్, ఉపాధ్యక్షుడిగా డీ సత్యనారాయణరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జిల్లా నుంచి ఇద్దరికి అవకాశం రావడంపై వరంగల్ జిల్లా అధ్యక్షుడు పులి సారంగపాణి, కార్యదర్శి మల్లారెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

చెన్నారావుపేట, జనవరి 10 : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడిన ఘటన మండలంలోని ఉప్పరపల్లి–చెన్నారావుపేట ప్రధాన రహదారిలో శుక్రవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో మండలంలోని కల్‌నాయక్ తండా గ్రామానికి చెందిన వసంత, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మడిశెట్టి నవీన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా ప్రథమ చికిత్స చేసి, నర్సంపేట ఏరియా దవాఖానకు తరలించారు.

భార్య మందలించిందని భర్త ఆత్మహత్య

రాయపర్తి, జనవరి 10 : మద్యం తాగితే కుటుంబం ఎలా గడుస్తుందని భార్య మందలించడంతో మనస్తాపానికి గురైన యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన శుక్రవారం మండలంలోని వేంకటేశ్వరపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గూబ నర్సయ్య చిన్న కుమారుడు గూబ వెంకటేశ్(30) కొన్నేళ్ల క్రితం ఇదే గ్రామ పంచాయతీ పరిధిలోని ధర్యాతండాకు చెందిన సుజాతను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఒక కుమారుడు, కుమార్తె ఉండగా ఏడాది కాలంగా వెంకటేశ్ మద్యానికి బానిసై పనులు చేయకుండా తిరుగుతున్నాడు. సుజాత కూలి పనులకు వెళుతూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఈ నెల 9న పనికి వెళ్లిన వెంకటేశ్ తన కూలి డబ్బులతో పుల్లుగా తాగి ఇంటికి వచ్చాడు. దీంతో భార్య సుజాత మందలించింది. కుటుంబ సభ్యులు నిద్రపోయిన తర్వాత అర్ధరాత్రి వెంకటేశ్ ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. గమనించిన భార్య సుజాత చుట్టుపక్కల వారి సహకారంతో వెంకటేశ్‌ను కిందకు దింపే సరికి ఊపిరి పోయినట్లు తెలిపారు. మృతుడి తండ్రి నర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొంగ శ్రవణ్‌కుమార్ తెలిపారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మాట్లాడుతున్న ఏసీపీ నందిరాం నాయక్

కాశీబుగ్గ, జనవరి10 : యువత మత్తు పదార్థాల బారిన పడకుండా దూరంగా ఉండాలని వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ సూచించారు. శుక్రవారం దేశాయిపేట్‌లోని సీకేఎం కాలేజీలో జాగృతి పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఇంతేజార్‌గంజ్ సీఐ షకూరు, ఎస్సైలు, ప్రిన్సిపాల్ డాక్టర్ జీ శశిధర్‌రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థికసాయం

చెన్నారావుపేట, జనవరి 10 : పాపయ్యపేట ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వెంకటేశ్ తల్లి వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబం ఆర్థిక పరిస్థితిని గమనించిన ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు శుక్రవారం రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ప్రభాకర్‌రావు, వెంకటరమణ, కృష్ణమూర్తి, హరీశ్, మధుబాబు, షహీదా, భిక్షపతి, నరసింహరాములు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

గీసుగొండ, జనవరి 10 : మహిళలు తమ హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సఖీ సెంటర్ కోఆర్డినేటర్ శ్రీలత అన్నారు. మండలంలోని గంగదేవిపల్లి గ్రామంలో సర్వోదయ సంస్థ, సఖీ సెంటర్ ఆధ్వర్యంలో మహిళ హక్కులపై ఎస్‌హెచ్‌జీ సభ్యులకు శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్వోదయ ప్రాజెక్టు మేనేజర్ కవిరాజ్, ఇందిర, కోఆర్డినేటర్ అక్తర్, ఎస్‌హెచ్‌జీ సభ్యులు పాల్గొన్నారు.

'ఆజంజాహీ' స్థలం కోసం లక్ష సంతకాల సేకరణ

కాశీబుగ్గ : లక్ష సంతకాల సేకరణలో పాల్గొన్న నాయకులు

కాశీబుగ్గ, జనవరి 10 : ఆజంజాహీ మిల్లు కార్మికుల భవన స్థలం పరిరక్షణ కోసం శుక్రవారం లక్ష సంతకాల సేకరణ నిర్వహించారు. ఆఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీపురావు మొదటి సంతకం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు చెందిన మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళీధర్‌రావు ఇదే స్థలంలో ఒక బడా వ్యాపారవేత్త నిర్మించే కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నాడన్నారు. వెంటనే రాజకీయ పార్టీలకతీతంగా అందరూ అడ్డుకున్నామన్నారు. ప్రస్తుతం కొండా మురళీధర్ ఆ బడా వ్యాపారవేత్తకు సలహాలు, సూచనలు అందిస్తూ హైకోర్టు నుంచి స్టే తెచ్చుకునేలా చూస్తున్నారని ఆరోపించారు. అందుకే లక్ష సంతకాలు సేకరించి, ఆఖిలపక్షం ఆధ్వర్యంలో స్థలాన్ని కాపాడే వరకూ ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ డాక్టర్ టీ రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, కొండేటి శ్రీధర్, నాయకులు డాక్టర్ వల్లాల వెంకటరమణ, సముద్రాల పరమేశ్వర్, కార్మిక భవన పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మిల్లు భూములు కాపాడాలని కలెక్టర్‌కు వినతి

ఖిలావరంగల్ : వరంగల్ ఆజంజాహీ మిల్స్ భూములపై జ్యుడీషియల్ విచారణ జరిపించి, ఆక్రమణకు గురైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక, పలు ప్రజా సంఘాల ప్రతినిధులు శుక్రవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు ఆంకాంక్ష వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి మాట్లాడుతూ మిగిలిన ఆంజంజాహీ భూములను కొందరు రాజకీయ పలుకుబడితో నకిలీ పత్రాలు సృష్టించి ఆక్రమించినట్లు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, మిల్లు భూముల లెక్కలు తేల్చాలని కోరారు. కార్యక్రమంలో కేడల ప్రసాద్, గడ్డం శరత్, చాపర్తి కుమార్ గడ్గె, ఆనంద్, ఐతం నగేశ్, రాజు, రఘు, హాజీ, కృష్ణ మాదాసు సురేశ్ పాల్గొన్నారు.

వంద శాతం పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలి

మేయర్ గుండు సుధారాణి

వరంగల్, జనవరి 10 : వంద శాతం పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కార్పొరేషన్‌లో పన్నుల వసూళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2024–25 ఆర్థిక సంవత్సరానికి రూ. 114.44 కోట్ల లక్ష్యం కాగా, ఇప్పటి వరకు కేవలం రూ. 42.59 కోట్లు మాత్రమే వసూళ్లు చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పన్నుల సేకరణపై కార్యచరణ రూపొందించుకొని జనవరి 31 నాటికి 60 శాతం పన్నుల వసూలు లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు ప్రణాళికాబద్ధంగా పని చేయాలన్నారు. ఆర్ఐలు క్షేత్రస్థాయిలో పన్నుల వసూళ్ల పురోగతి పర్యవేక్షించాలన్నారు. ఆస్తి, నీటి పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. బిల్‌కలెక్టర్లకు గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు. హ్యాండ్ మిషన్‌లు అన్ని డివిజన్లలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్, ఐటీ మేనేజర్ రమేశ్, ఆర్‌వోలు శ్రీనివాస్, షహజాదీ బేగం, యూసుఫొద్దీన్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో జిల్లా విద్యార్థుల ప్రతిభ

ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందుకుంటున్న విద్యార్థిని

గిర్మాజీపేట, జనవరి 10 : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ఎస్వీకేఎం స్కూల్‌లో ఈ నెల 7 నుంచి 9 వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు డీఈవో మామిడి జ్ఞానేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వివరాలను వెల్లడించారు. ఇన్‌స్పైర్ మనాక్ ఎగ్జిబిట్లలో కేశవాపూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థి శివకుమార్ గైడ్‌టీచర్ జయశ్రీ సాయంతో రూపొందించిన ట్రైన్‌లో అప్పర్‌బెర్త్ ఎక్కడానికి రూపొందించిన ఫోల్డబుల్ నిచ్చెన, వర్ధన్నపేట అల్పోర్స్ హైస్కూల్ విద్యార్థిని రశ్మిత గైడ్ టీచర్ నాగరాజు మార్గదర్శనంలో రూపొందించిన సైక్లింగ్ ద్వారా చెత్త సేకరణ ఎగ్జిబిట్లు జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. అలాగే, రాష్ట్ర సరియా బాల వైజ్ఞానికి ప్రదర్శనలో తాళ్ల పద్మావతి పాఠశాల విద్యార్థి రూపొందిచిన బహుళసాధక వ్యవసాయ పనిముట్టు వనరుల నిర్వహణ విభాగంలో తృతీయ బహుమతి సాధించి, ఈ నెలలో తమిళనాడులోని పుదుచ్చేరిలో జరుగనున్న దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైనట్లు వివరించారు. అలాగే, ఆహార విభాగంలో జూనియర్ స్థాయిలో ఉర్సుగుట్ట హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని శ్రీమేధ తక్కువ ఖర్చుతో రూపొందించిన హరితయుత డీఫ్లోరిడేషన్ ప్రాజెక్టు ప్రథమ బహుమతి, ప్లాటినం జూబ్లీ హైస్కూల్ విద్యార్థి అలోక్‌చంద్ర రూపొందించిన గాలి శుద్ధి చేయు సాధనం ప్రాజెక్టు ద్వితీయ బహుమతి గెలుచుకున్నట్లు తెలిపారు. జూనియర్ విభాగానికి జాతీయస్థాయి లేనందున రాష్ట్రస్థాయికి మాత్రమే పరిమితం చేశారని డీఈవో జ్ఞానేశ్వర్ వెల్లడించారు. జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు, రాష్ట్రానికి పేరు తీసుకురావాలని డీఈవో ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రతిభకనబరిచేలా ప్రోత్సహించిన జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, గైడ్‌టీచర్లను డీఈవో అభినందించారు.

మైలారంలో విద్యుత్ లోక్ అదాలత్

అర్జీలను స్వీకరిస్తున్న కమిషన్ బృందం

రాయపర్తి, జనవరి 10 : వర్ధన్నపేట విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని రాయపర్తి మండలం మైలారం విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో వర్ధన్నపేట, రాయపర్తి, మైలారం సెక్షన్ల పరిధి విద్యుత్ వినియోగదారుల లోక్ అదాలత్‌ను శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో కమిషన్ సభ్యులు రమేశ్, రామారావు, ఆర్ చరణ్‌దాస్‌తో కలిసి వినియోగదారుల గ్రీవెన్స్ రెడ్రెసల్ ఫోరం–1 చైర్మన్ ఎన్‌వీ వేణుగోపాలాచారి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వేణుగోపాలాచారి మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ సిబ్బంది, ఉద్యోగులు వెంటనే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అనంతరం విద్యుత్ సిబ్బందికి ఆయన సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారి భిక్షపతి, వర్ధన్నపేట, రాయపర్తి, మైలారం సెక్షన్ల ఏఈలు పెద్ది రవళిరెడ్డి, తరుణ్‌కుమార్, ఫోర్‌మెన్లు తుమ్మ సుదర్శన్‌రెడ్డి, లైన్‌మన్ బడితెపురం వెంకన్న, ఎనగందుల ప్రవీణ్‌కుమార్, జంపాల మహేశ్, ఆకారపు రాజశేఖర్, మహ్మద్ అన్వర్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

వరంగల్ చౌరస్తా, జనవరి 10 : జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని ఎంవీఐ శోభన్‌బాబు ఆధ్వర్యంలో డీసీఎం డ్రైవర్లకు నర్సంపేట రోడ్డులో శుక్రవారం అవగాహన కల్పించారు. వాహనాన్ని నడిపేటప్పుడు ఫోన్లు వినియోగించవద్దన్నారు. అనంతరం డీసీఎం డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్‌టీఏ అధికారులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణించాలి

నర్సంపేట, జనవరి 10 : విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత పెండెం కృష్ణకుమార్ అన్నారు. సర్వాపురం ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ విద్యార్థులకు శుక్రవారం దేశ నాయకులు, శాస్త్రవేత్తల చిత్రపటాలు, మెడికల్ కిట్లు, వాటర్ క్యాన్, మాస్క్స్, క్లాత్ బ్యాగులను అందజేశారు. ప్రిన్సిపాల్ మాధవీలత, అధ్యాపకులు బేబి, జ్యోతి, కవిత, సునీత, ఇందిర పాల్గొన్నారు.

ఉపాధి నిధులు రూ.1.19లక్షలు దుర్వినియోగం

రికవరీకి ఆదేశించిన డీఆర్‌డీవో కౌసల్యాదేవి

నెక్కొండ, జనవరి 10 : నెక్కొండలో జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో రూ.1.19లక్షల నిధులు దుర్వినియోగమైనట్లు సామాజిక తనిఖీ ప్రజావేదికలో డీఆర్‌డీవో కౌసల్యాదేవి గుర్తించి, రికవరీకి ఆదేశాలు జారీ చేశారు. నెక్కొండ మండలంలో 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు సాగిన ఉపాధిహామీ పథకం పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. గురువారం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు నిర్వహించిన ప్రజావేదికలో సామాజిక తనిఖీ బృందం నివేదికలపై విచారణ నిర్వహించారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీ, కంప్యూటర్ ఆపరేటర్లు, ఏపీవో, మేట్లు, కూలీల నుంచి రూ.87,728, అటవీ శాఖాధికారుల నుంచి రూ. రూ.31,576 కలుపుకుని మొత్తంగా రూ.1.19 లక్షలను రికవరీ చేయాలని డీఆర్‌డీవో ఆదేశించారు. అలాగే, పంచాయతీ కార్యదర్శులకు రూ.5090, ఫీల్డ్ అసిస్టెంటెంట్లకు రూ.20,221, టీఏలకు రూ.4120, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.857, ఈసీకి రూ.500, ఏపీవోకు రూ.3459, మేట్లతోపాటు కూలీలకు రూ.53,481, అటవీశాఖాధికారులకు రూ.31,516 పెనాల్టీ వేశారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం

నర్సంపేట/సంగెం, జనవరి 10 : మండలంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం అంతర్జాతీయ హిందీ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. లక్నెపల్లి శివారు బాలాజీ టెక్నో స్కూల్‌లో జరిగిన వేడుకల్లో విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ అండ్ర రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ హిందీని నేర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండీ రియాజొద్దీన్, రవిందర్‌రెడ్డి, భవానీ చంద్, వినోద్, గోపి, శ్రీకాంత్, పార్వతి, సుమలత, రాజేశ్ పా